# చంద్రి

**— కె. కె. రఘునందన**

ఏజెన్సీ ప్రాంతంలో అరకవేలికి ఎంత పేరుందో - అక్కడికి ఇరవై కిలోమీటర్ల దూరంలో నున్న చింత బయలు కూడ అంతే పేరుంది.

చింతబయలు పదహారు గ్రామాల కూడలి.

ఆచుట్టుపక్కల ఏజెన్సీ వాసులకు - ఊటీ హోటలాంటిది చంద్రిహోటలు. ఏబస్తీ బాబు అటువైపు వచ్చినాసరే-చంద్రి హోటలులో టిఫిన్ రుచి చూడాల్సిందే! చంద్రిటిఫిను బాగా చేస్తుందని అక్కడ ప్రతీతి.

చంద్రిహోటలు ఆఊరికేకాదు చుట్టుపక్కల వాళ్ళకూడ అత్యంత ఆకర్షణీయమైనది. పెద్దోళ్ళ కథలు రగిలేది అక్కడే. ఎస్ కోటలో ఆడే సినిమాల ప్రసక్తి నుంచి-రాజకీయాల వరకు అక్కడే చర్చ.

గుడ్డి సాంబిగాడు ఉండక్కనేది చంద్రి కొట్టుకి ఎదురుగానే. సాంబిగాడికి కళ్ళు లేకపోవటం వలన వాణ్ణి అంతా గుడ్డి సాంబిగాడనే పిలుస్తారు వాడు చంద్రి రక్తం పంచుకున్నాడు.

ఒకప్పుడు గంజాయి వ్యాపారం చేసి బాగానే బ్రతికాడు కాని దురదృష్టం వరించి-సాంబిగాడు ఏజెన్సీలో తిరుగుతుండగా ఎలుగొడ్డు వాతబడి కళ్ళు పోగొట్టుకున్నాడు అడుక్కోవటం తప్పించి వేరే గతిలేకపోయింది

శూన్యమైన బ్రతుకులో వెలుగునింపాలని ప్రయత్నమే చంద్రిచేత హోటలు పెట్టించింది. హోటలు వల్ల అంతో-యింతో సంపాదించేది ఆమె.

"ఓరి అన్నా! నానేదో సంపాయిస్తున్నాగదా! నువ్విలా బిచ్చమెత్తడమెందుకురా?" అని చంద్రి వాడి చేత అడుక్కోడం మానిపించేయాలని చూస్తే —" ఎన్నేళ్ళకు తోడు పన్నేళ్ళే" అనే వాడు సాంబిగాడు,

అక్కడికొచ్చిన జనాలు సాంబిగాడికి బాగానే వేసేవారు.

ఓరోజు చంద్రి హోటలు దగ్గర రిక్షా ఆగింది. అందులోంచి మూటుబూటు

వేసుకుని కళ్ళద్దాలు పెట్టుకున్న ఉంగరాల జుత్తు యువకుడు దిగాడు.

అయన్నిచూసి సత్తిగాడు సిసింద్రీలా పరిగెత్తాడు.

“బాబూ! తమరెవరింటికెళ్ళాలి? ఏవురు బాబూ మీరు?” అని ప్రశ్నించాడు వినయంగా సత్తిగాడు.

“నేనీ ఊరికి కొత్తగా వచ్చిన డాక్టర్ని. ఇక్కడ నా ప్రాక్టీసు పెడదామని వచ్చాను. ముందు టిఫిను చెయ్యాలి ఇక్కడ బాగుంటుందా?” అక్కడి వాతావరణాన్ని పరిశీలిస్తూ- చంద్రి హోటల్ని చూపిస్తూ అడిగాడు ఆ యువకుడు.

రిక్షా చూసి-గుంటలు పరిగెత్తుకొచ్చారు. పల్లెటూళ్ళలో ఏదొచ్చినా వింతే.

“డాక్టర్ బాబుగారా తమరు? మా సెంద్రమ్మ ఒటెల్లో తిన్నారంటే మరాగ్గరు, యిక్కడ దిగిన పెతీవోరూ సెంద్రమ్మ పల్లిటిపేకుల్తో టిపిను తినాల్సిందే!” చొరవగా అని రిక్షాలో సూట్ కేసు తీసుకొని చంద్రిహోటల్లో పెట్టాడు సత్తిగాడు.

ఆ ఊరు వచ్చిన ప్రతివాళ్ళకీ చంద్రి హోటలుగురించి అలాగే కేన్వాస్‌చేస్తాడు సత్తిగాడు. అందుకు చంద్రి వాడికి పావలావో పరకో పడేస్తుంది. రాత్రిపూట సత్తిగాడి మకాం ఆ హోటల్లోనే.

కుర్రడాక్టర్ లోపలికి అడుగుపెట్టి-చంద్రిని చూసాడు. అచ్చం హేమమాల్నిలా ఉందనిపించింది. ఆమెలో వీనస్ సాక్షాత్కరించింది అతనికి-జాకెట్ చిరుగుల ఆమె ఒంటి మెరపుని బైట పెడ్తున్నాయి.

“ఏమండీ మీ టిఫిన్ సుపర్బ్. చాలా బాగుంది. రోజూ యిక్కడే తింటాను. నాకు స్పెషల్‌గా చెయ్యాలి” టిఫిన్ పూర్తిచేసి డబ్బులు యిస్తూ అన్నాడు అతను.

“మీలాటివాళ్ళ దయవల్ల మా ఓటెలు పెరగాల,” అంది గల్లాపెట్టెలో చిల్లర పడేస్తూ చంద్రి.

సత్తిగాడిచేత సూట్ కేసు పట్టించుకొనివెళ్ళిపోయాడు ఆ యువకుడు. అతను చంద్రికళ్ళకు సినిమాహీరోలా అనిపించాడు. ఎప్పుడో చంద్రి ఎస్. కోటలో సినిమాచూసింది. అందులో ఉన్న తనే అనుకుంది తదేకంగా చూస్తూ.

“ఏంటే సెంద్రీ! అలాగా కళ్ళప్పగించి సూత్తన్నావ్” అన్నమాటలతో ఇహలోకానికి వచ్చిచూసింది చంద్రి.

రంసాల దొర.

అతన్నిచూస్తే చంద్రికి ఒళ్ళుమంట అసహ్యం ఇదివరలో చాలాసార్లు చంద్రిని అల్లరిపెట్టాలనిచూశాడు. అసహ్యమయిన మాటలతో బాధించేవాడు.

రంసాలదొర ఆ ఊరికి మోతుబరి ఒకప్పుడు ప్రెసిడెంట్‌గిరి వెలగబెట్టాడు అంతా వెనకేసుకున్నాడు. పెద్దిబాబు ప్రస్తుతం అధికారంలో ఉన్నాడని అతని మీదకసి. ఆకసిని చంద్రిహోటల్ దగ్గర వెళ్ళగక్కుతూవుంటాడు అప్పుడప్పుడు

రంసాలదొర ఎంతోమంది ఆడవాళ్ళను

తపదాహానికి వాడుతున్నాడు. ఒక్క చుక్క విడిచిపెట్టడు. చంద్రి విప్పలాంటిదని అతడికి తెలుసు.

అందుచే డబ్బు నేత గడ్డి కరిపించొద్దని సాంబిగాడితో "సెంద్రివి ఒక్క రేతిరికి ఆ ఏనాపం చేసావంటే ఇదే నీ ముందుంటాయి" చెప్పి నోట్లకట్ట ఎరచూపాడు.

కాని ఆ ఎరలో చేపకాలేదు సాంబిగాడు

"మీపోగర్లు అణిగేదినం ముందున్నదిరా" అని శిరావతారం ఎత్తాడు రంసా దొర.

ఆ రాత్రి చంద్రితో సాంబిగాడు జరిగింది చెప్పాడు. తను ఆడదిగా పుట్టటం నిజంగా శాపమని ఏడ్చింది చంద్రి.

దానికి సాంబిగాడు "సెంద్రీ నాను సేతకాని వోణ్ని కాబట్టి నీకీ అగసాట్లు అనుకే ఈ ఊరికెసి పెట్టి ఏటయినా ఎల్లిపోదావే" మరింత ఏడుస్తూ అన్నాడు.

"అన్నా మనకి కలకాలం కట్టాలు తప్పవురా! ఏ వూరెల్లినా ఈ పాట్లు తప్పవురా" అని ఓదార్చింది చంద్రి.

గతం కళ్ళపొరలలో కదలాడగా అందులోంచి కడతేరి "ఎధవ కబుర్లు కట్టి టిఫినేటికావాలో సెప్పు" అంది.

"ఏటుంటాది నీ కన్నా కమ్మనిది. వ్యంగ్యంగా అని" అట్లు తెమ్మన్నాడు

అబోతులా టిఫినంతా మేసేసి వెళ్ళిపోతూ "ఒరే అయిగాబిత కాల్సిన బతుకువి చేజేతులా నాశనం చేసుకుంటున్నావురా" సాంబిగాడితో అన్నాడు రంసాం దొర.

"ఏ ఒకరికి ఎంగిలిమరిచ బతుకులకు సుకంవుండదురా. వాటుమరి చెప్పతు అని ఉమ్మేశాడు.

"ఒరేయ్ మీకు కొవరాలు ఎక్కినాయిరా సెంద్రిగుంట సంపాదిస్తోంది నువ్వు తింటన్నావు" ఏపోతిడుకూ వెళ్ళిపోయాడు దొర

ఇంతలో సత్తిగాడు తారాజువ్వలా వచ్చాడు. వాడు సాంబిగాడి డబ్బాలో అర్ధరూపాయి బిళ్ళపడేసి "ఇన్నాళ్ళుగా కూలిపని సేత్తున్నా సరే గిట్టుబాటు లేదు కాని ఈ బాబు నిజంగా దరమాత్ముడు. కరనంగోరి ఇంటిదగ్గరదింపేస్తే ఐదు రూపాయలిచ్చినాడు" అన్నాడు తెగ పొంగిపోతూ.

నిజమే వాడు ఎంతగు డపిండయినా సరే రూపాయికన్నా ఎవ్వడూ ఇవ్వడూ అందుకే సత్తిగాడికి ఐదురూపాయలు ఐదువందలలా కనబడసాగాయి.

సత్తిగాడు హోటల్‌లోకి దూరి "ఒసే! సెంద్రీ నీకో మంచి వార్త సెప్పనా" అన్నాడు.

ఏముయ్యుంటుందోనని సంతోషంగా "ఏట్రా సెప్పరా బేగి" అంది చంద్రి

"నాకు ఉల్లిపెసరట్టు రోస్టుగాయేస్తే, సెప్తానే" అన్నాడు మరింత ఊరిస్తూ

అలా గేకాని సెప్పరా అని పెనం మీద అట్టుపోసి వాడికొక్కవలసిన ఉలి తరిగివేసింది.

మనూరుకొచ్చిన డాక్టేరుబాబు కల్లుబాగుసేస్తారట. అయనీ మద్దెనే విశాఖపట్నంలో సదూకున్నారట. అందు

వల్ల మన సాంబన్న గురుతుకొచ్చినాడు కాని ఎంటనే సెపితే జాగోదని ఊరుకున్నానన్నాడు పివరట్లు అరగిస్తూ

చంద్రిలో వున్న రవ్వంత వెలుగు దీప మయింది. ఆమె మనసువిండా ఆశల చిగుళ్ళు

ఒరి సిన్నోడా ఆ బాబుతో మన సాంబిగాడిగురించిసెప్తే ఎంత బాగుంటుం దిరా, అందిబెంచిమీద చతికిలబడుతూ

జొన్నేయే సేసీ మసెనెల ఎల్లి బాబు గారితో సెబుతా అయన సాలమంచోడు. అన్నాడు అయనను పొగుడుతూ సత్తి గాడు.

ఇంతలో ఎవరోవచ్చి సత్తిగాడ్ని లాక్కెళ్ళిపోయారు.

సాయంత్రం పడింది. పశ్చిమ దిక్కులో ఏనాడో సమాధయినాడు.

ప్రకృతిలో చీకటి-చంద్రిలో ఆశల వెలుగు మొదలయినాయి' రాత్రంతా ఆలోచిస్తూనె ఉంది చంద్రి,

సాంబన్నకు కల్లొస్తే-తన యాపా మరింత రెట్టింపవుద్ది. సత్తిగాడు మర్సి పోకుండా సెపితే బాగున్ను డాక్టెరుబాబు జొనంటే తీసుకొనివెళ్ళవచ్చు, అదితో ఈ మాట సెబితే ఎంత పొంగిపోతాడు కల్లొస్తే అదే టీకొట్టు సాయంగా సూత్తాడు, తన్నెవరయినాఏటయినా అంటే మక్కెలిరగదంతాడు,

ఆశల ఆరాటంలో ఆలోచనలతో నిద్రకు దూరమై ఎలాగో చీకటిని విరి చేపింది చంద్రి.

వెలుగు ప్రవం: లోకి మాకింది.

o o o

పిజిస్విన సుంకు కాలంలోమాప్రా వంతు చలే అధికారం చెలాయిస్తుంది. ఉదయన్నే వేడి టీ గొంతులోకి పొయ్యి కోవటం వాళ్ళకు అలవాటు,

అందుకే చంద్రి కొట్టు ప్రొద్దు పూట కిటకిటలాడుతుంది, అంతా చంద్రే చూసుకోవటంవలన అందరికీ ఒకేసారి అందించలేక సరదా కబుర్లతో కాలక్షేపం చేసి వాళ్ళకు నచ్చ చెబుతుంది

జనంలోంచి సత్తిగాడు దారింపా దూసుకొచ్చి- "డాక్టర్ గారు వస్తు న్నారు_ లెగండి, లెగండి" దారిచేస్తూ అన్నాడు.

అక్కడివాళ్ళు "డాక్టర్" అన్న పదానికే తప్పుకున్నారు. సాధారణంగా పల్లెటూళ్ళలో మేష్టరన్నా, డాక్టరన్నా గౌరవిస్తారు.

డాక్టరు బాబు లోపలికి వచ్చి కూర్చు న్నాడు.

చాలామంది వెళ్ళిపోయారు.. ఒకరి అరా మనుషులు టీ త్రాగుతూ బాతాకాని కొడుతున్నారు.

చంద్రి డాక్టరు బాబుకు స్పెషలుగా ఇడ్లీలు దింపి యిచ్చింది. బ్రూ కాఫీ కలిపింది,

"నిన్న సత్తిగాడు అంతా చెప్పేడు సాంబయ్యను ఈరోజు పరీక్ష చేస్తాను. కళ్ళు వచ్చే అవకాశం వుంటే చెప్తాను. అన్నారు డాక్టర్ బాబు కాఫీ పేవిస్తూ "దరమ పెబువులు. మీరు ఎలా

గయినా పెయత్నించి నా అన్న బతుకులో వెలుగు నింపండి. పుణ్యం వుంటాది." అంది ఆవేదన నిండిన మనసుతో చంద్రి.

ఆమె కళ్ళల్లోకి సూటిగా చూస్తూ "ఏమండీ! సాంబయ్యకు బాగు చెయ్య డానికి శత విధాల ప్రయత్నిస్తాను తీసుకు రండి" అని డబ్బులు చెల్లించేసి వెళ్ళిపోయాడు డాక్టర్ బాబూ.

చంద్రిలో ఆలోచనలు సుళ్ళు తిరగడం మొదలెట్టాయి. తన ఆశ తీరుద్దా!! భగమంతుడు తనన్నకళ్లు బాగుపడేలా సేత్తా డా!!!

సత్తిగాడు సాంబిగాడితో అంతా చెప్పాడు.

"అ(అలాగ!టా! నాకళ్లొస్తాయా!" అంటూ వాడు ఉప్పొంగిపోయాడు. ఆనందపు కెరటం ఎగిసిపడింది వాడిలో.

వాడిలోని ఆశ ఒక్కసారి ఉపగ్రహంలా ఎగిరింది.

మధ్యాహ్నం అయ్యాక— సత్తిగాడు సాంబిగాడ్ని తీసుకోని డాక్టర్ బాబు దగ్గరకు వెళ్ళాడు.

o o o

సాంబిగాడి కళ్ళు పరీక్షించిన_డాక్టర్ "నీకు కళ్ళొచ్చే అవకాశం ఎక్కువగా వుంది. అయితే దానికి రెండువేలు ఖర్చు అవుతుంది. నేను వెయ్యి రూపాయలు సర్దుతాను, ఇంకో వెయ్యి రూపాయలు? నువ్వు చూసుకుంటే— విశాఖపట్నం తీసుకెళ్ళి బాగుచేస్తాను." చెప్పగా—సాంబిగాడిలో అంతవరకూ వున్న ఉత్సాహపు దీపం "వెయ్యి రూపాయలన్న మాట విని గుప్పున ఆరిపోయింది. వాడిలో ఆశలు ఉల్కల్లా రాలిపోయాయి.

జీవితంలో ఎన్నాళ్ళు సంపాదిస్తే వెయ్యి రూపాయలు వస్తాయి?పోటాలు వల్ల వచ్చిన డబ్బు దాని మదుపునే సరిపోతుంది.

"అలాగే బాబయ్యా! డబ్బు కూడాక మల్లా కబురు సెప్తాను" అని వచ్చేసాడు సాంబిగాడు.

o o o

సాంబన్నకి కళ్లు రావాలంటే వెయ్యి రూపాయలుండాలి. తను ఎన్నాళ్ళ కాడ్నుంచో కూడ బెట్టినది ఐదొందలున్నాయ్, ఇంకా ఐదొందలు సంపాయి చాలి ఎలాగ?

ఎన్నాళ్ళు కూడబెడితే కూడతాయి? ఎవుర్నయినా అప్పడిగితే? తన ఒంటిల్ని సూసి ఎవరిస్తారు అంత పెద్ద మొత్తం.

చంద్రి కళ్ళలో రంసాంబ దొర మెదిలాడు—

కాని ఇంత బతుకు బతికి దొర కాళ్ళట్టుకోడమా! అయినా ఇస్తాడా? ఓయేల ఇస్తాసన్నా పెద్ద పాములా మింగాలని సూస్తే:

ఆలోచిస్తున్నది చంద్రి.

ఆమెకు దొర ఒక్కడే ఆధారం కని పిస్తున్నాడు.

తన అన్న కళ్ళల్లో ఎలుగు రావాలి అదే తన ధ్యేయం. డాక్టర్ బాబు మాత్రం ఎంతని సర్దుతాడు మల్లా!

అడిగితే అసలు కల్లు రావనే సెప్పే మొచ్చు.

దొరనే అడిగేయాలి. బతిమాలి ఎలాగయినా!

ఆమెలో ఆశల విహంగం రెక్కలు టపటప లాడించింది. డబ్బు సంపాదించాలన్న ఆరాటం ఎగిసి పడింది.

నిశ్చలంగా దొర యింటివైపు బయలుదేరింది.

o o o

"దొర అ మాత్రం జాలి సూపక పోడు" దారంటా అనుకుంటూనే వెళ్ళి తలుపు తీసింది.

చిన్న చీకటిలో తడుముకుంటూ వెళ్ళింది ఎదురుగా పెద్దబాబు మంచానికి అడ్డంగా రంపాల దొర శవం గుండెల్లో బాకు దిగబడి రక్తంకారోంది.

వికృతంగా నవ్విన పెద్దబాబు నవ్వుకు బెదిరిపోయింది చంద్రి.

"బాబూ! ఏటీ అన్యాయం. దొర గుండెల్లో బాకు దింపింది మీరేనా!" అడిగింది చంద్రి.

"అవునే! ఈ రోజు తోటి అయిపోనాడే,నేకపోతేనాగంజాయాపారానికి అడ్డుతగుల్తాడానాతోకల్సిపొమ్మనిఎన్నాళ్ళి కాణ్ణించో సెబుతున్నా యినిపించుకోనేదు. అందుకే సచ్చినాడు. ఇంతికీ మీ యవ్వారం ఎప్పటికాన్నించి సాగుతున్నది. మీ దొర ఎగిరిపోనాడు. నానే మీ దొర్ని. రాయే!" వికటంగా అని చంద్రి పైట దొరకబుచ్చుకుని లాగాడు.

పక్షి రెక్కలా అతని హస్తంలో చిక్కుకున్న పైటను లాక్కో ప్రయత్నించి విఫలురాలైంది చంద్రి.

తను ఎందుకొచ్చిందీ చెప్పింది.

కాని ఆ దిక్కులేని జీవం ఏడుపు వినిపించుకోని రాతిగుండె. ఆమెని నిర్దాక్షిణ్యంగా నలిపేసింది.

పువ్వులా నలిగిపోయిన చంద్రి నోరు పెగుల్చుకుని లేచి "ఒరే రాక్షసుడా నీ గురించి ఊరుల్లో సాటతాను. నీ పని పట్టిస్తాను" అరిచింది.

"నేను తెలివితక్కువోడ్ని కాను. ఈ సంగతి ఎలా మాపు సేయింటాలో నాకు బాగా తెల్సు" అంటూ చంద్రికి ఉరి బిగించాడు.

ఆమెకే కాదు, ఆమె ఆశలకు ఉరి త్రాడు పడింది.

o o o

"చెంద్రి సచ్చిపోనాదట"-ఊరంతా ఇదే మాట

"చంద్రి సాంబిగాడికి కల్లు బాగు సేయింటాలని - డబ్బు సాలదని సెప్పి రంపాలదొర కాడికెల్తే- ఆ బాబు చంద్రి ఒల్లు కోరాట్ట -దాంతో అది రెచ్చిపోయి దొరబాబుని బాకుతోపొడిసి సేసినాట్ట. ఆ సంగతి జూసిన పెద్దబాబు మడుసులు బాబుతో సెపితే- బాబెళ్ళి - చంద్రిని పోలీసులకు అప్ప సెబుతానని అన్నారట. పోలీసులన్న మాటలిన బట్టవేం తడవుగా - బెంబేలెత్తిపోయి ఉరేసుకుని సచ్చేపోనాదట."

పెద్ద బాబు చెప్పిన అబద్ధం రంగులు పులుముకుని చిలవలు పలవలయింది.★